క్లుప్తంగా

నేలకొరిగిన వరి పంట



రఘుదేవపురంలో ఒరిగిన వరి

సీతానగరం: మండలంలో శుక్రవారం సాయంత్రం వచ్చిన గాలివానతో వరిపంట నెలకొరిగింది. సుమారు 120 ఎకరాలలో వేసిన సాంబామసూరు రకం ఒరిగి పోయింది. ఎకరంలో సుమారు ఆరు కుంచాల వరకూ నేల నంటింది. దీంతో రైతులు సుడులుగా పైకి లేపి కడుతున్నారు. అలాగే వరి పనలపై ఉప్పునీటిని వెదజల్లుతున్నారు. ఎకరానికి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకూ శిస్తు చెల్లించి, పెట్టుబడిగా ఎకరానికి రూ.35 వేలు పెట్టామని, చేతికందే సమయంలో పంట ఒరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పీఠంలో దసరా ఉత్సవాలు

మధురపూడి: కోరుకొండ మండలం గాడాలలోని మహాలక్ష్మి సమేత చిన వెంకటేశ్వర స్వామి పీఠంలో శరన్నవరాత్ర ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు పీఠం ఉభయ రాష్ట్రాల చైర్మన్ మథల్ రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ఆది, సోమ, మంగళవారాల్లో ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నామని, భక్తులు తరలి రావాలని కోరారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

పెదపూడి: మండలంలోని సంపరలో వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు స్వామి వారికి విశేష పూజలు చేశారు. శనివారం ఉదయం తులసి పూజ, అమ్మవారికి కుంకుమ, పంచామృతాభిషేక పూజలు చేశారు. అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

23 నుంచి బాబా సమాధి మహోత్సవాలు

మధురపూడి: కోరుకొండ, బూరుగుపూడిలోని బాబా ఆలయాల్లో ఈ నెల 23 నుంచి 26 వరకూ బాబా సమాధి మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు కంటే నాగ కేశవరావు, వాకచర్ల రామకృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకాలు, సహస్ర దీపోత్సవం, సద్గురు దత్త చాలీసా, సాయి వ్రతాలు, గులాబీ అర్చన నిర్వహిస్తామన్నారు.

అలరించిన సత్యహరిచంద్ర నాటిక



రంగంపేటలో ప్రదర్శించిన సత్యహరిచంద్ర నాటిక

రంగంపేట: స్థానిక విజయ దుర్గాంబికా ఆలయం వద్ద దేవీనవరాత్ర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి రాజమహేంద్రవరానికి చెందిన ఉమా శ్రీవాణి కళానికేతన్ కళాబృందం ప్రదర్శించిన శ్రీసత్యహరిచంద్ర నాటిక ఆద్యంతం అలరించింది. కాటిసీనులో చంద్రమతి, హరిచంద్రుల నటన వీక్షకులతో కన్నీళ్లు పెట్టించింది. ప్రభుత్వం కళలను, కళాకారులను ఆదుకోవాలని కళాకారులు కోరారు.

సారా కేసులో వ్యక్తి అరెస్ట్

రంగంపేట: మండలంలోని వడిశలేరులో శనివారం సాయంత్రం నిర్వహించిన దాడుల్లో గ్రామానికి చెందిన బొమ్మొత్తుల వీరబాబు సారా విక్రయిస్తుండగా పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్ఈబీ సీఐ వెంకటలక్ష్మి తెలిపారు. అతడి నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో ఎవరైనా సారా తయారీ, సరఫరా, విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దాడుల్లో ఎస్ఈబీ ఎస్ఐ శేఖర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కొంకుదురులో అన్నసమారాధన

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు గోపాల రామానాయుడు వీధిలో శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా శనివారం భారీ అన్న సమారాధన చేశారు. పందలపాక, పైన, వెదురుపాక, సావారం, ఆరికరేవుల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో సుమారు 5 వేల మంది భక్తులు పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

కరుణించమ్మా.. కాపాడమ్మా..

- లలితాత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిన దేవీచౌక్ కనకదుర్గమ్మ
- పలు చోట్ల వైభవంగా బోనాల ఊరేగింపు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు



గోకవరంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



గోకవరంలో లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిస్తున్న దేవీచౌక్ కనకదుర్గమ్మ

గోకవరం: దేవీ శరన్నవరాత్ర ఉత్సవాలు జగ్గంపేట, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం గోకవరంలో ప్రసిద్ధిగాంచిన దేవీచౌక్ ఆలయంలో కొలువైన కనకదుర్గమ్మ లలితాత్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వీరభద్రునిగడ్డలోని కనకదుర్గమ్మ కూడా లలితాత్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాలను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు దాసరి రమేష్, సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, కర్రి సూరారెడ్డి, మంగరౌతు శ్రీను, నరాలశెట్టి నర్సయ్య తదితరులు ఉన్నారు.

బాలా త్రిపురసుందరిగా అమ్మవారు

మధురపూడి: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మ శనివారం బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. కోరుకొండ మండలం గాడాల రాజరాజేశ్వరి, మునగాల దుర్గమ్మ, కోటికేశవరం, దోసకాయలపల్లి, బూరుగుపూడి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. గాడాల రాజరాజేశ్వరి ఆలయ కమిటీ 160 భవాని భక్తులకు ప్రతి రోజూ భోజన సదుపాయం కల్పించింది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం అందజేస్తోంది.



రంగంపేటలో మహాలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

నిప్పులగుండం తొక్కిన భవానీలు

రాజానగరం: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా చక్రద్వారబంధం దేవీచౌక్ వద్ద భవానీ దీక్షలో ఉన్న భక్తులు శనివారం ప్రత్యేక పూజలతో జగన్మాతను ఆరాధించారు. సాయంత్రం గ్రామంలో కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిప్పులగుండం తొక్కారు. అలాగే శంభూనగర్‌లో కనకదుర్గమ్మకు చిన్నారులు పెన్నులతో అర్చన చేశారు.

ఘనంగా దుర్గమ్మ తల్లి పడిపూజ

బిక్కవోలు: మండలంలోని పందలపాకలో వెలమపేట రామాలయంలో కొలువైన శ్రీదేవి అమ్మవారి ఆలయం వద్ద దుర్గమ్మ తల్లి పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం పడి తొక్కారు.

భక్తిశ్రద్ధలతో భక్తుల పూజలు

రంగంపేట: శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రమైన రంగంపేట దేవీ సెంటర్ వద్ద గల ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు, కలశస్థాపన, సహస్ర నామ కుంకుమార్చన చేశారు. ఆలయ అర్చకులు నాగేంద్రశర్మ అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు, భవానీ మాలధారులు అమ్మవారిని దర్శించుకున్నారు. చంద్రేడులో కాత్యాయనీ సమేత శ్రీచంద్రశేఖరస్వామి ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. మండలంలోని దొంతమూరు, పాత వీరంపాలెం గ్రామాల్లో కొలువైయున్న విజయదుర్గాదేవి, కనకదుర్గాదేవిల ఆలయాల వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

అనపర్తి: శ్రీ దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు మండలంలో కన్నులపండువగా సాగుతున్నాయి. శుక్రవారం మూల నక్షత్రం కలిసి రావడంతో వాడవాడలా అమ్మవారిని సరస్వతీ దేవి అవతారంలో కొలువుతీర్చి వీణాపాణికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పాతవూరు నల్లకాలువ గట్టు వద్ద గల సరస్వతీ ఆలయంలో చిన్నారులచే సరస్వతీ పూజలు జరిపించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వీరుళ్లమ్మ ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన త్రిశక్తి పీఠంలో అమ్మవారు సరస్వతీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. త్రిశక్తి పీఠంలో విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి చేతుల మీదుగా అమ్మవారి ఫొటో, పుస్తకాలు, పెన్నులు అందజేశారు.



పందలపాకలో పడి పూజలో పాల్గొన్న భవానీలు



చక్రద్వారబంధం దేవీచౌక్ వద్ద భవానీల ఊరేగింపు

జగన్ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- సంపరలో గడప గడపకూ మన ప్రభుత్వం

పెదపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సంపరలో శనివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు.

అడుగడుగునా ఘన స్వాగతం

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి గ్రామంలో అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. మహిళలు పెద్ద ఎత్తున హారతులిచ్చారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. స్థానిక జనసేన ఎంపీటీసీ సభ్యుడు యెరుబండి శ్రీరామచంద్రమూర్తి ఎమ్మెల్యేను తన ఇంట్లోకి ఆహ్వానించారు. శాలువా కప్పి పూలమాల వేసి సత్కరించారు. ఎమ్మెల్యేకు శ్రీరామచంద్రమూర్తి స్వయంగా స్వీటు తినిపించి అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ మంచికి, నీతికి నిజాయతీకి మారుపేరైన ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డిని సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఇలాంటి ఎమ్మెల్యే ప్రజలకు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, పార్లమెంటు నియోజకవర్గం బీసీసెల్ కన్వీనర్ కేతా శ్రీను, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కె.వాసు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కె.శ్రీవెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ జి.రమణ, నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి సాంబత్తుల చంటి, ఏపీత్రయం సొసైటీ చైర్మన్ గుండా ఈశ్వరరావు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ నర్ల సాంబమూర్తి, కాంద్రేగుల ఎంపీటీసీ సభ్యుడు పేపకాయల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సంపరలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డిని సత్కరిస్తున్న జనసేన ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామచంద్రమూర్తి

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

గోకవరం: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య శిబిరంలో సేవలు పొందిన వారికి మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం, వెలనెస్ సెంటర్, రైతుభరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కూనవరంలో 503 మందికి..

సీతానగరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కూనవరంలో నిర్వహించిన శిబిరంలో 503 మందికి వైద్యసేవలు అందించారు. పీహెచ్‌సీ డాక్టర్లు రాజు, కేజే మేఘన, స్పెషలిస్టులు నజాల (కంటి), ఎం.అప్పారావు (గుండె) వైద్యసేవలు అందించారు. 24 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 35 మందికి కళ్లజోళ్లు, ఐదుగురికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. గతంలో పరీక్షించిన 38 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఆరోగ్య విస్తరణాధికారి వైఎస్ రాయుడు మాట్లాడుతూ ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. శిబిరాన్ని ఎంపీడీవో కె.రమేష్ సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకర గంగాలక్ష్మి, ఉప సర్పంచ్ మండపాక గణేష్, ఎంపీటీసీ నల్లమోలు భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ఎన్.సుధాకర్, ఎంపీహెచ్ఎస్ కె.సుధాకర్, హెల్త్ అసిస్టెంట్లు సుంకర నగేష్‌బాబు, స్వామి పాల్గొన్నారు.

సురక్షతో మెరుగైన వైద్యం

రంగంపేట: ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని వడిశలేరులో సర్పంచ్ కొల్లాటి శ్యామలావతి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో 484 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ జి.రామ్‌భాస్కర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భద్రత

బిక్కవోలు: పేదలకు సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని పందలపాక సచివాలయం-2 వద్ద జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలోని సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాదరెడ్డి, ఎంపీటీసీ మచ్చాపాప, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజీ, జేసీఎస్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, సొసైటీ డైరెక్టర్ పడాల వీర్రాఘవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, యాసలపు శ్రీనివాస్, కర్రి ఇస్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



కూనవరంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది



పందలపాక వైద్య శిబిరంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మావతి



వడిశలేరులో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గోకవరంలో మండల సమావేశం

గోకవరం: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ సుంకర శ్రీవల్లి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని, రోడ్లు నిర్మించాలని, ధాన్యం కొనుకోలు కేంద్రాల వద్ద గోనె సంచులు, సరకు రవాణా చేసేందుకు జీపీఎస్ వాహనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ రైతుల సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, ఎంపీడీఓ పద్మజ్యోతి, తహసీల్దార్ సుగుణ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- కొత్తపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం

గోకవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో శనివారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలకు అర్హులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, సర్పంచ్ కంచుమర్తి కాటమస్వామి, పార్టీ నాయకులు తోట బాబి, పోతాబత్తుల శ్రీను, ముదిలి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

మునగాలలో వైద్యశిబిరం



మునగాలలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు, శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న తహసీల్దార్

మధురపూడి: కోరుకొండ మండలం మునగాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని తహసీల్దార్ పాపారావు ప్రారంభించగా, కన్ను, ఎముకలు, గుండె సంబంధ వ్యాధులకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 567 మందికి వైద్యసేవలు అందించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగులాపల్లి మణికుమారి, ఎంపీటీసీ సభ్యుడు చింతాకుల లోవరాజు, ఈఓపీఆర్డీ మహేశ్ ప్రతాప్, ఎంపీడీఓ కార్యాలయం అధికారి వశిష్ట, డాక్టర్లు రవిచంద్ర, ప్రగ్న, మౌనికా తేజ్, పుణ్యకాంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలి



సుభద్రంపేట ఉపాధి గ్రామ సభలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు

రంగంపేట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలందరూ వంద రోజుల పని దినాలు పూర్తిచేసి ఎక్కువ నగదు పొందాలని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. శనివారం సుభద్రంపేట గ్రామ సచివాలయంలో సర్పంచ్ కూటి సాయితాతారావు అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభకు ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఉపాధిహామీ పథకం ఎంతో దోహదం చేస్తుందన్నారు. అనంతరం 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఏపీఓ జి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సూరంపూడి సత్తిబాబు, కార్యదర్శి రాజేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.